

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం। 10। ఏప్రిల్। 2026


# రక్షకులే భక్షకులా?

- రెవిన్యూలో అధికారుల వసూళ్ల దందా
- 58,59 జీవోల పేరుతో ప్రభుత్వ భూములు కబ్జాలు, ఏకంగా నిర్మాణాలు
- ముడుపులే లక్ష్యంగా జిపిఓ, వీఆర్ఏల విధులు
- అక్రమార్కులతో డబ్బులు వసూల్ చేస్తున్న నెటిజెన్‌లో ఆడియో వైరల్
- బయట పడ్డ రెవెన్యూ అవినీతి అధికారుల బండారం



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** భూములను రక్షించాల్సిన రెవిన్యూ అధికారులు కబ్జా దారులకు అండగా నిలుస్తుండ్రు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ గ్రామ పాలన అధికారి వీఆర్ఏలు వసూల్ రాజా లా అవతారం ఎత్తారు. అక్రమ మిగతా.. 8లో



- పయనం.. బహు కష్టం
- అసౌకర్యాలకు నెలవు మక్తల్ బస్టాండ్
- షెడ్లు లేక ఎండలోనే ప్రయాణికులు
- ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు ఉన్నప్పటికి పట్టించుకోని పాలకులు
- ఉట్కూర్, నారాయణపేట, గద్వాల్, నర్వ, మాగనూరు మరియు క్రిష్ణ మండలాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు
- వేసవి ప్రారంభంలోనే తాగునీటి సౌకర్యం లేక ప్రయాణికుల ఆవేదన
- ఎన్‌హెచ్--167పై మక్తల్ బస్టాండ్ దుస్థితి

# ఎండకు ఎండి వానకు తడిసి

**మక్తల్, అక్షిత ప్రతినిధి:** మండు టెండల్లోనూ ఆరు బయటే నిరీక్షణ. ఎండలకు పిల్లా పాపలు తల్లడిల్లే పరిస్థితి. నిలువ నీడ లేదు. ఎండకు ఎండి.. వానకు తడిసి ముద్దయ్యే తీరు. వందలాది మంది పయనించే బస్టాండ్ అసౌకర్యాలకు నెలవు అయ్యింది. ఎండలకు దాహార్తి తీర్చుకోవడానికి తగిన తాగు నీరు లేదు. అపరిశుభ్రతకు ఆలవాలమైంది. వివరాల్లోకి వెళితే..జాతీయ రహదారి ఎన్ హెచ్167కు సమీపంలో ఉండటంతో మక్తల్ బస్టాండ్ ప్రాంతం కీలక రవాణా కేంద్రంగా మారింది. ఉట్కూర్, గద్వాల, మిగతా.. 2లో




## విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలి

- ఫలితాల్లో మోడల్‌గా నిలవాలి
- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** చిగురుమామిడి జడ్పిహెచ్ఎస్ స్కూల్, ముల్కనూరు మోడల్ స్కూల్ సందర్శన మిగతా.. 2లో

## ఇంటింటి సర్వేతో రేషన్ కార్డులు కట్

- 6 లక్షల ఆదాయం ఉంటే రేషన్ కార్డు రద్దు
- సిద్దిపేటలో రేషన్ కార్డుల భారీ ఏరివేత
- 14 వేల కార్డులు అనర్హం
- అర్హులకే బియ్యం ప్రభుత్వం కఠిన చర్యలు



**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** సిద్దిపేట జిల్లాలో రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలతో జిల్లాలో భారీగా కార్డుల ఏరివేత జరుగు తోంది. అధికారుల వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 3 లక్షల 30 వేల 300 రేషన్ కార్డులు ఉండగా, వీటిలో సుమారు 14 వేల పైచిలుకు కార్డులు అనర్హులుగా గుర్తించారు. ప్రస్తుతం ప్రభుత్వం కొత్త మార్గదర్శకాల ప్రకారం అర్హుల జాబితాను ఖరారు చేయడానికి ఇంటింటి సర్వే చేపట్టింది. ఈ సర్వేలో ప్రతి కుటుంబం మిగతా.. 2లో



## కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో మిగతా.. 2లో

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల్లో 'ఎడిట్' ఆప్షన్ కల్పించాలి

### చిన్న పొరపాట్లతో దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం - కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే వినతి

**నిర్మల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ ఆన్‌లైన్ దరఖాస్తుల్లో 'ఎడిట్' ఆప్షన్ కల్పించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా యూనిట్ జిల్లా కలెక్టర్‌ను వినతిపత్రం ద్వారా అభ్యర్థించింది. ప్రస్తుతం జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించే సమయంలో పేర్లు, వ్యక్తిగత వివరాలు నమోదు చేయడంలో లేదా పత్రాలు అప్‌లోడ్ చేయడంలో చిన్నపాటి తప్పులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఒకసారి దరఖాస్తును సబ్మిట్ చేసిన తర్వాత ఆ వివరాలను సరిదిద్దుకునే అవకాశం లేకపోవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. ఈ కారణంగా వందలాది మంది జర్నలిస్టులు తమ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేవలం చిన్న సాంకేతిక లోపాల కారణంగా అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కావున ఈ అంశాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, దరఖాస్తులను 'ఎడిట్' లేదా 'రివ్యూ' చేసుకునే సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా అక్రిడిటేషన్ ప్రక్రియను సులభతరం చేసి అర్హులైన వారందరికీ న్యాయం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జల్ద మనోజ్, దాసరి వేణు, జిల్లా సంయుక్త కార్యదర్శి హనుమాన్లు, సభ్యులు బ్రహ్మం, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలి

మొదటి పేజీ తరువాయి..

ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలనీ, ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జడ్ పిహెచ్ఎస్ పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాల విస్తీర్ణం ఎంత విద్యార్థులు ఎంతమంది చదువుతున్నారు. విద్యాభ్యాసం ఎలా ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూరు గ్రామంలోని మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు.. వసతులు ఎలా ఉన్నాయి.. పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ పరిసరాలు, భవన సముదాయాన్ని పరిశీలించారు. ఏమైనా పెండింగ్ వర్క్స్ ఉంటే వెంటనే కంప్లీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేతో రేషన్ కార్డులు కట్

మొదటి పేజీ తరువాయి..

ఆదాయం, ఆస్తులు, వృత్తి వంటి వివరాలను సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రూ. 6 లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారు, 2.20 ఎకరాలకు మించిన భూమి కలిగిన వారు, ఆదాయ పన్ను చెల్లించే వారు, అలాగే ప్రైవేట్ సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నవారు రేషన్ కార్డు అర్హత కోల్పోతారు. ఈ ప్రమాణాల ఆధారంగా అధికారులు లబ్ధిదారుల వివరాలను సేకరించి నివేదికలు సమర్పించనున్నారు, ఈ చర్యల వెనుక ముఖ్య ఉద్దేశ్యం నిజమైన అర్హులకు న్యాయం చేయడమే. అనర్హులు సబ్సిడీ బియ్యాన్ని పొందడం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఒకవైపు అర్హులు సరైన లబ్ధి పొందక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు అనర్హులు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు మళ్లించడం వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది అని జిల్లాలో రేషన్ బియ్యం దందా కొనసాగడానికి కొంతమంది డీలర్లు, మధ్యవర్తులు కలిసి అక్రమాలకు పాల్పడటం, పర్యవేక్షణ లోపాలు, అలాగే లబ్ధిదారుల డేటా సకాలంలో నవీకరించకపోవడం వంటి కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న ఇంటింటి సర్వే ద్వారా ఈ లోపాలను సరిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. అలాగే అర్హులకు న్యాయం జరిగేందుకు పారదర్శకతతో పాటు సరైన అపీల్ విధానం ఉండాలని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా సిద్దిపేట జిల్లాలో రేషన్ కార్డుల ఏరివేత కీలక దశలో ఉంది. ఈ ప్రక్రియ సక్రమంగా అమలైతే అర్హులకు న్యాయం జరిగి, అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

# ఎండకు ఎండి వానకు తడిసి

మొదటి పేజీ తరువాయి..

నారాయణపేట, రాయచూర్, అలాగే హైదరాబాద్ వైపు ప్రయాణించే వారికి ఇది ప్రధాన నిలయం. అయితే, ఇంత కీలక ప్రదేశంగా ఉన్నప్పటికీ బస్టాండ్‌లో కనీస సదుపాయాల లేమి తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నప్పటికి, బస్టాండ్ వద్ద నిలబడేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఎండలోనే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గద్వాల్, నర్వ, క్రిష్ణ మాగనూరు మండలాలు మరియు పరిసర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు.

వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో నీడ లేకపోవడం ప్రయాణికులకు శారీరక ఇబ్బందులను కలిగిస్తోంది. విద్యార్థులు చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఎండ తాపానికి గురవుతూ బస్సుల కోసం వేచి ఉండాల్సి రావడం బాధాకరం. తాగునీటి సౌకర్యం కూడా సరైన స్థాయిలో లేకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈ ప్రాంతం ఎన్ హెచ్167 హైవేకు సమీపంగా ఉండటంతో రోజువారీగా రద్దీ అధికంగా ఉంటుంది. లిలిబస్టాండ్ ఆవరణలో వ్యాపార సముదాయాలతో నిండిపోయింది.... కనీసం ఒక్కోసారి అన్ని ప్లాట్ ఫామ్ లలో ఆగి ఉన్న సమయంలో బస్ లు రివర్స్ తీసుకోవాలన్న చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. గతంలో ఒక వృద్దురాలు బస్ ఎక్కే సమయంలో డ్రైవర్ రివర్స్ తీసుకునే సమయంలో ఆమె కాళ్లపైనుండి బస్ వెళ్లడంతో తీవ్రంగా గాయపడింది. అయినప్పటికీ బస్టాండ్ అభివృద్ధి విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార షెడ్ల నిర్మాణం తగ్గించి బస్ లు సునాయసంగా మలుపుకునే విదంగా ఉండాలని అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యాపార సముదాయాల నుండి వచ్చే లాభాల కంటే ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యమని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. అలాగే బస్సులు ఆగే ముఖ్య స్టాప్ ల వద్ద కనీసం షెడ్లు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంకా బస్టాండ్ పరిశుభ్రత



కూడా సరిగా లేకపోవడం ప్రయాణికులకు అసౌకర్యంగా మారింది. సరైన నిర్వహణ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులు వివిధ గ్రామాల ప్రయాణికులు మంత్రి చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. బస్టాండ్ వద్ద తక్షణం నీడ కోసం షెడ్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యం కల్పించడం పరిశుభ్రత మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే, రాబోయే వేడి కాలంలో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

"ప్రతిరోజూ మక్తల్ బస్టాండ్ నుంచి గద్వాల్ వెళ్లాలి. కానీ ఇక్కడ నిలబడేందుకు కనీసం నీడ కూడా లేదు. ఎండలో గంటల పాటు వేచి ఉండటం చాలా కష్టంగా ఉంది. తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరం. అధికారులు వెంటనే స్పందించి సదుపాయాలు కల్పించాలి." "హైవే పక్కనే ఉండే ఈ బస్టాండ్‌కు రోజూ ఎంతో మంది వస్తున్నారు. కానీ షెడ్లు లేక విద్యర్తలు చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వేసవి ఇంకా పెరిగితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. త్వరగా చర్యలు తీసుకోవాలి."ఎన్‌హెచ్--167 హైవే పక్కనే ఉన్నమక్తల్ బస్టాండ్ కేంద్రంలో షెడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని చూపుతోంది. వెంటనే మంత్రి స్పందించి ప్రయాణికులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చని,ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు,వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్బలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు,సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ని ఏర్పాటు చేశామని, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని, అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని, వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని చెప్పారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు.అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు.ఆలస్యం లేకుండా 2,3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు,శ్రీధర్,జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్,అధికారులు పిఎసిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్కోచ్' అవార్డును గ్రహీత జిల్లా ఎస్పీ జానకి షర్మిలను ఘనంగా సన్మానించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

నిర్మల్ జిల్లాలో మహిళల రక్షణ కోసం 'పోలీస్ అక్క' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి, జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక 'స్కోచ్' అవార్డును దక్కించుకున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిలను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు ప్రతినిధులు, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఖాలిద్, పోశెట్టి , సంతోష్, మహేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఊరటగా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

మండల పరిధిలోని ఉల్సాయిపాలెం మరియు అడవిదేవులపల్లిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీనరమయ్య, తహసీల్దార్ రాగ్య నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు పట్టణాలకు వెళ్లి పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. అదనంగా క్వింటాల్‌కు ?500 బోనస్ ప్రకటించడం రైతులకు మరింత లాభదాయకమని పేర్కొన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మోతిలాల్, మాజీ సర్పంచ్ కొత్త మరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండి నాగేశ్వరరావు,ఐకేపీ కేంద్ర సిబ్బంది,సంఘబంధ మహిళలు,ఏఈవో,ఆర్ఐ లు,అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి మన బాధ్యత

## సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో గ్రామ ప్రభుత్వ పాఠశాలను కాపాడి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. “మన ఊరు – మన బడి” అనే నినాదంతో గ్రామస్తుల సహకారం కోరుతూ పాఠశాల అభివృద్ధికి పిలుపు



నిచ్చారు. పాఠశాలను ఆకర్షణీయంగా మార్చేందుకు పెయింటింగ్, మహనీయుల చిత్రపటాలు, విద్యకు సంబంధించిన బొమ్మలు వేయించాలనే లక్ష్యంతో దాతలను ఆహ్వానిస్తున్నారు. చిత్రపటాలు వేయించిన దాతల పేర్లు వాటి కింద నమోదు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను చేర్పించి పాఠశాల అస్తిత్వాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఉపాధ్యాయులతో పాటు ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించనున్నట్లు, వారి వేతనాల కోసం దాతలు ముందుకు రావాలని కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలి

## పెద్దకొత్తపల్లి ఎంపీడీవో వెంకటేశ్వర్లు

**కొల్లాపూర్,అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని సంజీవపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మహిపతి ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ రాజ వర్ధన్ రెడ్డి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరు అయిన ఇడ్లను త్వరగా కట్టుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. మరియు ఉపాధి హామీ పనులు గ్రామాలలో జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహిపతి. టెక్నికల్ అసిస్టెంట్.పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ . ఇతరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలోని విషయాల పట్ల పట్టు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో చెందినటువంటి విద్యార్థులకు అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సోషల్ స్టడీస్ పట్ల అవగాహన ఉండాలని మరియు వాటిలోని విషయాలను విశ్లేషణాత్మకంగా తెలుసుకొని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటు వంటి పోటీ పరీక్షలకు హాజరై విజయాలను నమోదు చేయాలని వారు చెప్పారు. సాంఘిక శాస్త్రం ద్వారా పోటీ పరీక్షలలో సైతం విజయాలను చాలా సులభంగా సాధిస్తారని వారు అభిప్రాయ పడ్డారు. సాంఘిక శాస్త్రంలోని విషయాలు కేవలం పోటీ పరీక్షలకే కాకుండా సామాజిక అవగాహన పెంపొందించుటకు చాలా ఉపకరిస్తాయని వారు చెప్పారు. ఈ నిర్వహణలో భాగంగా ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయినా సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ సోషల్ స్టడీస్ ఒలింపియాడ్‌లో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు బంగారు పతకాలతో పాటు రజత పతకాలను సాధించడం చాలా




గొప్ప విషయం వారు చెప్పారు “విజేతల వివరాలు” కోలా అతిథి కిషన్ వి.వేద విహార్, బి. కార్తికేయ గౌడ్, విగ్నేష్ , హెచ్.శ్రీహాన్, చైతన్య తదితరులు బంగారు పతకాలతో పాటు సర్టిఫికెట్లను గెలుచుకున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని విజయాలను నమోదు చేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల సూర్య గ్లోబల్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**జగిత్యాల, అక్షితబ్యూరో:** ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకుని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులను ఒక్కొక్కరిని వేదికపైకి ఆహ్వానించి, ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్లు వారి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అభినందనలు తెలుపుతూ వారి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు గౌన్లు, టోపీలు ధరించి సర్టిఫికెట్లు స్వీకరించడం కార్యక్రమానికి మరింత ఆకర్షణను తెచ్చింది.

పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు మంచి విలువలు, నైతికతలను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. పిల్లల అభివృద్ధికి తోడ్పడిన తల్లిదండ్రులకు




ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, ప్రశాంత్ రావు, మౌనికరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు తమ అంకితభావంతో విద్యార్థులను ఈ స్థాయికి తీసుకువచ్చారని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# విద్యార్థులకు నాణ్యమైన భోదనతో పాటు రుచికరమైన ఆహారం అందించాలి

## - జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు రుచికరమైన మద్యాహ్న బోజనము అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం వాంకిడి మండలంలో బెండారా గ్రామములోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనికి చేసి మద్యాహ్న భోజనం వంటశాలను, మూత్రశాలలు తరగతి గదులను, సందర్శించారు. ఈ విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షల తీరును పరిశీలించారు. కొందరు విద్యార్థులు గైర్హాజరు కావడాన్ని గమనించి ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నదని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యలో రానించాలన్నారు. గైర్హాజరౌతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమములో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలి

### నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించిన

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెలకపల్లి మండలం కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవనంలోని సదుపాయాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ భవనాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో ఆరోగ్య సేవలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, నూతన ఆసుపత్రి భవనం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే, ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారు లను ఆదేశించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేతుల మీదుగా ఆసుపత్రి ప్రారంభోత్సవం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణ, అవసరమైన వసతులు, ప్రజల సౌకర్యాలు తదితర అంశాలపై, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి పూర్తిగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా, గ్రామీణ



ప్రాంత ప్రజలకు మరింత సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ రవి నాయక్ స్థానిక వైద్యులు తదితరులు ఉన్నారు.

# సేవే లక్ష్యం... 20 ఏళ్లుగా చలివేంద్రంతో ప్రజలకు చల్లని నీడ

### బండారి రమేష్ సేవా స్ఫూర్తి - ఎండాకాలంలో ప్రజలకు ఊరట

### పోలీస్ స్టేషన్ ముందు ఘనంగా చలివేంద్రం ప్రారంభం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహాన్ని తీర్చే లక్ష్యంతో కళాబంధు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేష్ నిర్వహించిన చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి చైర్మన్ అగ్గనూరు బస్వం, కౌన్సిలర్లు పెంటయ్య, ముబారక్ ఆలీ హాజరై ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ముందు జరిగిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.

గత 20 ఏళ్లుగా నిరంతరంగా చలివేంద్రాలు నిర్వహిస్తూ వస్తున్న రమేష్ సేవలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి.

ముఖ్యంగా పేదలు, కార్మికులు, ప్రయాణికులకు వేసవిలో ఈ సేవ ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. ఆయన సేవా భావాన్ని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు, సమాజానికి తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం



ఎంతో గొప్ప విషయమని తెలిపారు.

కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

కార్యక్రమంలో గుర్రం రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరందాములు, విద్యాసాగర్ రెడ్డి, శేఖర్, లయన్ కమ్మదనం సుధాకర్, నాగిళ్ళ గోపాల్ గుప్తా, డిస్కో సీను, మురళి, లింగమయ్య, పానుగంటి శశిధర్, రఘురామ చారి, గడ్డం వెంకటేష్, యంసాని శ్రీనివాస్, దుగ్గ శేఖర్, భద్రప్ప, గడ్డం కిషోర్, డా.రాచయ్య, సత్యనారాయణ సింగ్, మనోహర్ రాజ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడికి వినతిపత్రం

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

స్థానిక సత్తుపల్లిలో గల ప్రవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరావు కి సత్తుపల్లి స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది.



అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రవేట్ స్కూల్ బస్ డ్రైవర్లుగాపనిచేస్తున్న బస్ డ్రైవర్లసమస్యలు పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా బస్ డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు.ప్రతి డ్రైవర్‌కు ప్రతి సంవత్సరం రెండు జతలు యూనిఫాం అందించాలన్నారు. ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం డ్రైవర్స్‌కి కల్పించాలని అన్నారు.ప్రతి స్కూల్ బస్సులో క్లీనర్ను ఏర్పాటు చేయాలని కోరారు. ఏడాదికి సరిపడా వేతనాన్ని డ్రైవర్లకు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల కనీసం ఒక్క సెలవు అయినా ఇవ్వాలని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాన్ని కోరారు. ఈసందర్భంగా యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.రాము యూనియన్ కార్యదర్శి సత్యనారాయణ, సాయి, రామకృష్ణ కోటేశ్వరరావు,మస్తాన్ ,వెంకటేష్,బాజీ ,సూరిబాబు, ఏసుబాబు, లక్ష్మణరావు, నాగరాజ్, అమీర్, మహేష్, అశోక్, నాగరాజు, నరసింహారావు, పాపారావు, బాలరాజు ,గోపి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### నూతన హైమాక్స్ లైట్స్ వేయించిన

# సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా హైమాక్స్ లైట్లు పడడం లేదని,ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి కీ మరియు పాలకవర్గం దృష్టికి గ్రామస్తులు హైమాక్స్ లైటింగ్స్ ను రిపేర్ చేయించాలని చెప్పడం జరిగింది,ఈ విషయం పైన వెంటనే సర్పంచ్ స్పందించి లైట్స్ పరిశీలించి గ్రామం లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర గాంధీ విగ్రహం మరియు మజీద్ దగ్గరలో కొత్త హైమాక్స్ లైట్ల ను వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి తో పాటు పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్,ఉప సర్పంచ్ ,ఎండి,నిజాముద్దీన్, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, మాయని,సుమంత రాజశేఖర్, సికిందర్, ఆలకుంట అక్షయ విశ్వేశ్వర్, అదిరాల యాదయ్య, బిజినపల్లి స్వాతి బాలరాజు, పల్చ,అనురాధ జంగయ్య,సిబ్బంది మైముద్ తదితరులు పాల్గొన్నారు



# 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన జివికె ఈఎంఆర్ఐ ఆడిటర్స్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా పెనుబల్లిలో 108 అంబులెన్స్ ను జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటర్స్ ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు సమగ్ర తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న వాస్తవమైన పరికరాల పనితీరు, మందుల సంఖ్య గడువు తేదీ, వాటి నిర్వహణ రికార్డుల పనితీరు, ఉద్యోగుల పనితీరు పరిశీలించారు,విధి నిర్వ హణలో పెనుబల్లి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) బన్నే.రమేష్, వాహన చోదకుడు పైలెట్ షేక్. సైదా,ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్. నజీరుద్దీన్ పాల్గొన్నారు.



### మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కి

### టీఎన్జీవో యూనియన్ డైరీని అందజేసిన

### కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జీకే వెంకటేష్

**కొల్లాపూర్ అక్షిత ప్రతినిధి:**

పెద్దకొత్తపల్లి మండలం వెన్న చర్ల గ్రామములో కొల్లాపూర్ డివిజన్ టీఎన్జీవో అధ్యక్షులు జీకే వెంకటేష్ టిఎన్జిఓ సంఘం డైరీ ని పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి స్వగృహం దగ్గర కొల్లాపూర్ డివిజన్ టీఎన్జీవో ఎంప్లాయిస్ యూనియన్ సంఘం సభ్యుల



ఆధ్వర్యంలో టీఎన్జీవో డైరీని అందజేయడం జరిగింది.మాజీ ఎంపీపీ రాష్ట్రంలోని టీఎన్జీవో ఉద్యోగులు ప్రభుత్వ ఆశయ సాధనకు మీ సేవలు ఎల్లప్పుడూ ఉండాలని కోరినారు. వారితో పాటుగా టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి షార్పుదిన్ కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి సురేందర్, మాజీ సర్పంచ్ లు పగడాల చిన్నయ్య,విజయుడు, మాజీ ఎంపిటిసి డి రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ వార్డు మెంబర్ లు వంగూరి రాంప్రసాద్,ఓర్సు నాగమ్మ చిన్న సుల్తాన్,బొల్లె ఈశ్వరయ్య,వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ కాలనీలో చిన్న కుంటబడి స్కూల్‌ను
# 1 నుండి 7వ తరగతిగా చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి మనోహర్‌కు కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్ విజ్ఞప్తి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్ నగర్ మున్సపాలిటీ 16వ వార్డ్ క్రిస్టియన్ కాలనీ లో చిన్న కుంట బడిని 1 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు పొడిగించాలని స్థానిక కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్ మండల అధికారి కి వినతి పత్రం అందచేశారు. గతంలో కూడా మాజీ వైస్ చేర్మెన్ నటరాజ్ మాజి కో అప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ ప్రతి పాధన చేసారనీ..అప్పట్లో 16 లక్షల తో కాంపౌండ్ వాల్ నిర్మాణం స్కూల్ బెంచీలు వాష్ రూమ్స్ నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు.. ఐడిబిఐ బ్యాంక్ ద్వారా వాటర్ ప్లాంట్ మరియు కంప్యూటర్ లు కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేశామని గుర్తు చేసారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈసారి 2026–2027 అకాడమీక్ ఇయర్ అయినా అప్పర్ ప్రైమరి స్కూల్ గా ఏర్పాటు చేయాలనీ మండల విద్యాశాఖ అధికారికీ వినతి ప్రత్రం అందచేశారు.

# ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరం

### - జిల్లా కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజాపాలన–పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం కేఎంసీ నుంచి ఎంజీఎం వరకు నిర్వహించిన అవేర్నెస్ ఆన్ ప్రివెన్షన్ (ఎయిడ్స) ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. సత్యశారద జెండా ఊపి ప్రారంభించారు.

ర్యాలీ అనంతరం ఎంజీఎం కూడలి వద్ద నిర్వహించిన మానవ హారంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ పై సమాజంలో సరైన




అవగాహన కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయాలపై ప్రజలు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎయిడ్స్‌పై అవగాహన, సురక్షిత జీవన విధానాలతోనే నివారణ సాధ్యమని సూచించారు.




ఈ సందర్భంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించి వైద్య పరీక్షలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబ శివరావు, జిల్లా అధికారులు, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.







# లింగాల మండలం సురాపూర్ గ్రామం గిరిజన బిడ్డ ఆంగోతు రవి నాయక్‌కి అరుదైన గౌరవం

### అత్యవసర సమయంలో దేశానికి సీనియర్ సైన్యాధికారిగా దేశానికి సేవలు అందించే అవకాశం

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:**
అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల పరిధిలోని సురాపూర్ గ్రామానికి చెందిన ఆంగోతు రవి నాయక్ ఎన్.సి.సి జూనియర్ అధికారి హోదా నుండి సీనియర్ అధికారి హోదా ప్రమోషన్ పొందారు. 1961లో దేశంలోనే మొట్టమొదటి సైనిక పాఠశాల మహా రాష్ట్రలోని సతారాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాఠశాలలో 2020 సంవత్సరం నుండి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆంగోతు రవి నాయక్ ఎన్సిసి లో జూనియర్ ఆఫీసర్ గా పని చేస్తూ వచ్చారు. ఇప్పుడు సీనియర్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది.

కఠినమైన శారీరక శ్రమ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పరిపాలన నైపుణ్యాలు, సైనిక శాస్త్రం పై సమగ్ర అవగాహన ఉండి ఎన్సిసి క్యాడేట్లకు మార్గదర్శకాలు అందించడం, క్రమశిక్షణతో శిక్షణనివ్వడంలో కీలక పాత్ర పోషిస్తూ.. వృత్తిపరంగా అనేక సైనిక శిక్షణలను విజయవంతంగా పూర్తి చేసుకోవడంతో ఆయనను సీనియర్ ఆఫీసర్ హోదాకు ప్రమోట్ చేశారు.

ఆంగోతు రవి ఆ పాఠశాల విద్యార్థులను దేశ రక్షణ రంగంలోని మూడు దళాల్లో నాయకులుగా తీర్చిదిద్దడంలో ముందున్నారు. దేశసేవ పట్ల అంకితభావంతో ఈ విజయాన్ని సాధించినట్లు వారు తెలిపారు. ఇప్పటికే అనేకమంది తమ విద్యార్థులు జాతీయ రక్షణ అకాడమీ ఎన్డీఏ వంటి రక్షణ రంగ సంస్థలలో విద్యార్థులు చేరారని తెలిపారు.

దేశానికి అవసరమైన సమయంలో యుద్ధ సమయంలో దేశ సేవ చేసే అవకాశం ఇప్పుడు సీనియర్ అధికారి హోదాలో రవికి లభించింది. ఆంగోతు రవి పదోన్నతి కార్యక్రమం అట్టహాసంగా ఎన్సి సి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ కాంపిటీ లో జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది రవి నాయక్ కి అభినందించారు. ఎన్సిసి క్యాడెట్లు గౌరవ వందనంతో అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ఈ విజయం సతారా సైనిక్ స్కూల్లో ఎన్సిసి విభాగానికి మరింత గౌరవం పెంచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న సిని యాక్టర్ శివాజీ షిండే కూడా రవి ని అభినందించారు. తన ఎదుగుదలకు తల్లిదండ్రులు, అన్నా వదినలు ఇతర కుటుంబ సభ్యులు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

రవి నాయక్ కి లభించిన గౌరవం సురాపూర్ గ్రామానికి మంచి పేరు తెచ్చిందని... ఆంగోత్ రవి నాయక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొందాలని..

దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను, యువకులను రక్షణ రంగంలో చేరే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు, గిరిజన సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు, యువకులు అభినందనలు తెలియజేశారు.

# శివకుమార్‌కు బీఆర్ఎస్ సహాయం

### అంజయ్య యాదవ్ చొరవతో లక్ష రూపాయల ఎల్ఓసి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్ నగర్ పట్టణం 20వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాజమోని శివకుమార్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం అవసరమైన సహాయం విషయాన్ని కౌన్సిలర్ పిన్నమోని గోపాల్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్సీ వాణి దేవి సహకారంతో రూ. ఒక లక్ష ఎల్ ఓ సి మంజూరు చేయించారు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్ లబ్ధిదారుడికి ఎల్ ఓ సి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చీపిరి రవి యాదవ్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్,



ఎస్పీ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం లోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన సబ్జా అనసూయ,దివిటీ అంజయ్య,నాగుల నరసింహ,బుగ్గోనిగూడ గ్రామానికి చెందిన రాగులపల్లి జగన్,ఈదులపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి పద్మమ్మ,మామిడిపల్లి గ్రామానికి చెందిన కారె సింధు ప్రియా,పిట్టలగూడ గ్రామానికి చెందిన గంగిశెట్టి పురుషోత్తం లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి, ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,మామిడి పల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జెకే నరసింహ,బుగ్గన గూడ మాజీ సర్పంచ్ రాజు, మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మేకగూడ మాజీ



ఉపసర్పంచ్ నర్సిములు,నాయకులు జయరాం గౌడ్,నర్సిమ గౌడ్ ,బండి మల్లయ్య, డివిటి నర్సింహా, సత్యనారాయణ, పురుషోత్తం రెడ్డి,శ్రవణ్ గౌడ్,వార్డు మెంబెర్స్ శ్రీపాల్ రెడ్డి, ప్రభు,మమతాకిరణ్ గౌడ్,ప్రభాకర్,అనిత అశోక్, మురళి,రాము,రవి,మల్లేష్ రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### ప్రారంభించిన ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మరియు వేంసూరు మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేటలో సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రారంభించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు. అలాగే సత్తుపల్లి మండలం రేజర్ల,కిష్టారం, చెరుకుపల్లిలో, వేంసూరు మండలం లచ్చన్న గూడెం, చౌడవరం తండాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత,చల్లగుళ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు శ్రీనువాస రావు, రేజర్ల మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, ఎఎంసి డైరెక్టర్ అంజి, గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, జక్కుల వెంకటేశ్వర రావు, సుందర్ రావు, హరికృష్ణ, బాలకృష్ణ, కిష్టారంలో సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి,ఉప సర్పంచ్ శీలం నాగరాణి, చిలుకూరి మోహన్ రెడ్డి,అలవాల వేణు, నరసింహారావు, సేలం వెంకటేశ్వరరావు, రామకృష్ణ, దొడ్డా జనార్ధన్ రెడ్డి, జగదీష్, చెరుకుపల్లిలో సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి,ఉప సర్పంచ్ జగన్మోహన్ రావు, లచ్చన్న గూడెం లో ఎఎంసి డైరెక్టర్ పామర్తి లక్ష్మి అశోక్, శ్రీనివాస్,చౌడవరం తండాలో సర్పంచ్ బర్మావత్ రాము,ఉప



సర్పంచ్ గుగులోత్ సత్య భుక్యా నాగులు,కోట సత్యనారాయణ, చిన్న వెంకటేశ్వరరావు, పవన్, నర్సారెడ్డి, చెన్నారెడ్డి, సురేష్ రెడ్డి,రవి, రాము, జానకి, లక్ష్మి, వేంసూరు సర్పంచ్ యండి ఫక్రుద్దీన్, చంటి, ఐకేపీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టేస్ట్ ఆఫ్ ఇండియా అవార్డ్స్-2026లో భైంసాకు గర్వకారణం

### ఉత్తమ క్యాటరింగ్ సేవలకుగాను మాస్టర్ షెఫ్ షేక్ సలీమ్ అహ్మద్‌కు అంతరాష్ట్ర స్థాయి గుర్తింపు

**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మదీనా క్యాటరింగ్ గ్రూప్ అధినేత మాస్టర్ షెఫ్ షేక్ సలీమ్ అహ్మద్ “టేస్ట్ ఆఫ్ ఇండియా అవార్డ్స్-సీజన్-2, 2026”లో ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రుచి, నాణ్యత,




ప్రెజెంటేషన్‌లో విశిష్ట సేవలు అందించినందుకు గాను “ఔట్‌స్టాండింగ్ క్యాటరింగ్ సర్వీసెస్” విభాగంలో ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డ్స్ కార్యక్రమం ఏప్రిల్ 8, 2026న బెంగళూరులోని ఆర్జీ రాయల్ హోటల్‌లో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఘనంగా జరిగింది.




ANYELP గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని సత్కరించారు. మదీనా క్యాటరింగ్ గ్రూప్ తెలంగాణతో పాటు మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో అనేక సంవత్సరాలుగా వివాహాలు, సామాజిక వేడుకలు మరియు ఇతర కార్యక్రమాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించుకుంది. ఈ అవార్డు ద్వారా భైంసా పట్టణానికి ప్రత్యేక గుర్తింపు రావడం స్థానికులకు ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మాస్టర్ షెఫ్ షేక్ సలీమ్ అహ్మద్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచిన వినియోగదారులు మరియు తన బృందం సహకారంతోనే ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సాంస్కృతిక సేన నూతన మహిళా కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు ఈరోజు తుంగతుర్తి నియోజకవర్గ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. టిపిసిసి సాంస్కృతిక సేన తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షురాలిగా కొమ్ము ఇందిరమ్మ, సాంస్కృతిక సేన నియోజకవర్గం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బండారి సువర్ణ, నియోజకవర్గ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కొమ్ము రేణుక, కొమ్ము సావిత్రి కి నియామక పత్రాన్ని అందించిన టిపిసిసి సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ ఈ విధంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ప్రతి పల్లె పల్లె ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేస్తామని తెలిపినారు. అదేవిధంగా మా ఎన్నికకు సహకరించిన ఏఐసీసీ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసన్న, రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాంస్కృతిక జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర రాధిక, సాంస్కృతికి



సమితి నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ము సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తికి అడుగులు

### అశ్వారావుపల్లిలో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, అక్షిత బ్యూరో:** గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామ పరిధిలో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ కు సంబంధించి స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరిచి, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులను ఆలస్యం చేయకుండా వెంటనే



ప్రారంభించాలని స్పష్టం చేశారు. సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఏ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నర్రా రాఘవరెడ్డి ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు

# విప్లవ జోహార్లు

**మునగాల,అక్షిత న్యూస్:** మునగాల తెలంగాణ సాయిధ పోరాట యోధుడు ప్రజా కళాకారుడు ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి అని అలాగే నరహంతక గుండాల చేతులో హత్యగావించబడింది మునగాల ప్రాంత బిడ్డ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అన్నారు. గురువారం జూలకంటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ నర్రా రాఘవరెడ్డి



ఆరుసార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా ప్రజాభిమానం సురగొన్న ప్రజా కళాకారుడు 11వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ప్రజాభిమానం సురగోన్న నాయకుడుగా ఎదుగుతుంటే వారువలేని కిరాయి హంతకులు గుండాల చేతులో హత్య గావించబడినరని అన్నారు 27వ వర్ధంతి సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మునగాల మండల కమిటీ పక్షాన ఆ వీరులకు విప్లవ జోహార్లు అర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా బచ్చలకూర స్వరాజ్యంమండల కమిటీ సభ్యులు చంద్రయ్య, కృష్ణారెడ్డిసాలిన్ రెడ్డి వెంకటన్నవెంకటాద్రి వెంకట కోటమ్మ నాగయ్య పిచ్చయ్య నరసయ్య బ్రహ్మం మల్లారెడ్డి గోపయ్య ఉపేందర్, సతీష్తదితరులు పాల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు అభినందనల వెల్లువ

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సేవలకు గుర్తింపుగా వివిధ సంఘాలు ప్రముఖులు వరుసగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా సత్కరిస్తున్నారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్ఎస్ జైపాల్ ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్లు రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్ఎస్ జైపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు) రుక్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ తిరుపతిరావు మాట్లాడుతూ సమాజ సేవ పట్ల అంకితభావం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు గారి సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇక గురువారం మాజీ సైనిక ఉద్యోగులు కూడా రుక్మారావును ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులోని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎం. అరుణ్ ఇండియన్ వెటర్న్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎస్.ఎం. అరుణ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిహెచ్.నాగమణి బాలాజీ వసంత మాధురి పులాన్ దేవి హనుమంతరావు బాలు నరసింహారావు తదితరులతో పాటు డిగ్రీ లెక్చరర్ వడిగా రాజ్ కుమార్ జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కేటీఆర్ పర్యటనలో అపశృతి

### క్యూ న్యూస్ రిపోర్టర్ సాయి కుమార్ కాలు విరిగింది

**జగిత్యాల అక్షితబ్యూరో:** కేటీఆర్ పర్యటన సందర్భంగా జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన భారీ జనసమ్మర్ధంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో క్యూ న్యూస్ రిపోర్టర్క సాయి కుమార్ కాలు ఫ్యాక్చర్ అయింది ఓం శ్రీ సాయి హాస్పిటల్ తరిలించడం జరిగింది చికిత్స ప్రారంభించారు. పలువురు జర్నలిస్టులు గాయపడ్డారు,, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.



## 6 రోజులు 'అరైవ్.. అలైవ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### ఏప్రిల్ 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే అరైవ్, అలైవ్, కార్యక్రమాలు

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు డిజిపి శివధర్ రెడ్డి గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే అరైవ్, అలైవ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లను ఆదేశించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ' రాష్ట్ర రోడ్డు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే అరైవ్, అలైవ్' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు.

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాలను విరివిగా చేపట్టి ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు.

జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను నిర్వహించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఎందుకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను




తగ్గించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విద్యార్థుల నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా యంత్రాంగం నేతృత్వంలో, గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల విద్యార్థులను తరలించే బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుంది తెలిపారు

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో చిన్న బాలు, డిఇఓ రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య

### డీఈఓ భోజన్నకు టీయూడబ్ల్యూజే వినతిపత్రం అందజేత

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం కల్పించాల్సిన ఫీజు రాయితీలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్నను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

### ఫీజు మాఫీపై నిర్లక్ష్యం తగదు

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య మాట్లాడుతూ సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించిందని, అందులో భాగంగానే వారి పిల్లల విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పించిందని గుర్తు చేశారు. అయితే, నిర్మల్ జిల్లాలోని పలు కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని మండిపడ్డారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు మాఫీ ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు.



### డీఈఓ సానుకూల స్పందన

జర్నలిస్టుల విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఏ పాఠశాలైనా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జరిగిన ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జల్ద మనోజ్, దాసరి వేణు, జిల్లా సంయుక్త కార్యదర్శి హనుమాన్లు, సభ్యులు బ్రహ్మం, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌గా వేముల వీరేశంకు పల్లివాడ కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** నకిరేకల్ శాసన సభ్యులు, తాజాగా ప్రభుత్వ విప్‌గా నియమితులైన వేముల వీరేశం ని పల్లివాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వీరేశం కి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడమంచి సంధ్య



స్వామి, మాజీ సర్పంచ్ కడారి సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మల్లేష్, వార్డు సభ్యులు కర్రే లావణ్య, స్వామి, జనపాల కవిత, దుర్గేష్, శిరీష, సోమలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ సభ్యులు కల్లూరి రేణుక, సైదులు, నాంపల్లి ఉమరాణి, రాజు, కళ్ళెం నర్సింహా మరియు గ్రామ నాయకులు బట్టు మహేష్, కళ్ళెం వినయ్, బైకాని మహేష్, పావిరాల మల్లేష్, పావిరాల నరేష్, బొడ్డు స్వామి తదితరులు హాజరయ్యారు.







# వెదురుతో తయారు చేసి కళాకృతుల వర్క్ షాప్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం

**- జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

వెదురుతో తయారు చేసి కళాకృతుల కేంద్రానికి విద్యుత్తు సౌకర్యం కలిపించి కళాకృతులను తయారు చేసి వారికి ఉపాది కల్పించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని సాలేగుడాలో సి. ఎస్. ఆర్ నిదులతో ఆర్. ఆర్. డి. ఎ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్ షాప్ ను కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్క్ షాప్ కు విద్యుత్తు సౌకర్యం కల్పించడంతో పాటు కళాకృతులను తయారు చేసి వారికి ఉపాది కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వెదురు కలపను మన జిల్లాలోని ప్రభుత్వ భూములు,అటవీ భుములల్లో సాగుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గతంలో వర్క్ షాప్ లో శిక్షణ పొందిన వారికి స్టైఫండ్, కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికెట్లు, ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చర్యలు



తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా మెదర సంఘం ప్రధానకార్యదర్శి రాపాల శ్రీనివాస్, చేతి వృత్తుల కళాకారులు,మహేందర్, నర్సయ్య, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# రక్షకులే భక్షకులా?

**మొదటి పేజీ తరువాయి..**

నిర్మాణదారులతో డబ్బులు వసూలు చేసినట్లు విడుదల అయిన ఓ ఆడియో అవినీతి అధికారుల బండారాన్ని బయటపెట్టింది. దుండిగల్ గండి మైసమ్మ ప్రాంతంలో ఈ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుండడం తో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలో కరిగిపోతున్నట్లు వెళ్లడవుతుంది. జీవో నెంబర్ 58,59 పేరుతో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతున్నాయి. కేవలం ఈ పథకాలను ఆసరాగా చేసుకుని కొందరు రాజకీయ పలుకుబడితో అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో రెవిన్యూ సిబ్బంది లోపంతో, ఉన్నత అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ అప్పనంగా ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నట్లు ప్రజల నుంచి విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.దుండిగల్ గండి మైసమ్మ మండలం పరిధి డి. పోచంపల్లి 8 వార్డ్ సాయి పూజ కాలనీ సర్వే నెంబర్ 120 చంద్రశేఖర్ రెడ్డి నగర్ డాక్టర్ బస్తీలో కొందరు అక్రమార్కులు మున్సిపల్ అనుమతులు ఉన్నాయంటూ 58,59 జీవోల పేరుతో ఏకంగా జి ం 4 నాలుగు అంతస్తులతో ఎటువంటి సెట్ బాగ్స్ వదలకుండా భారీ అక్రమ కట్టడాన్ని మొదలుపెట్టారు.ఈ నిర్మాణం వెనుక రాజకీయ పలుకుబడితో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి,అక్రమాలను అరికట్టడం,సమీకృత భూభారతి పోర్టల్ ద్వారా పారదర్శకమైన సేవలను అందించడం మర్చిపోయి అక్రమ సంపాదనే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ అధికారి జీపిఓ పెద్ద మొత్తంలో ముడుపులు మూట కట్టుకున్నారంటూ నిర్మాణదారుడి నుంచి ఫోన్ ఆడియో వైరల్ అవుతుంది.

**డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 లో ఎటువంటి ఆరాటం లేకుండా జరుగుతున్న ప్రభుత్వ భూములు కబ్జాలపై తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా ఆయన పూర్తి స్థాయిలో ఆయా ప్రాంతం సంబంధిత అధికారులతో విచారణ జరిపించి నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతామని ఆయన వెల్లడించారు.**

**తహసీల్దార్**
**ఎన్.రాజేశ్వర్ రెడ్డి**

### భవన నిర్మాణాలకు కాంట్రాక్టు పట్టుకుంటున్న.. జిపిఓ వీఆర్ఏలు..

అదే విధంగా సర్వే నెంబర్ 120/23 లో అధికార పార్టీకి చెందిన మైనారిటీ నాయకుడు 60 గజాల స్థలంలో పాగావేసి చిన్నపాటి బేస్మెంట్ నిర్మాణాన్ని నిర్మించాడు.మొదట్లో స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు వెంటనే ఆ నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేశారు. అనంతరం కూల్చిన కొద్ది రోజుల తర్వాత ఆ స్థలానికి 59 జీవో ఉందంటు నకిలీ దస్తావేజులు సృష్టించి నిర్మాణాన్ని పూర్తి చేశాడు. అందులో భాగంగా గతంలో సర్వే నెంబర్ 120 పేదలకి గత ప్రభుత్వం కొంతవరకు 58,59 జీవోలను మంజూరు చేయడంతో కొందరు నిరుపేదలు ఇండ్లు కట్టారు.మిగతా కొంతవరకు అక్క డక్కడ ఖాళీ స్థలలు అలాగే మిగిలి ఉండడంతో కొందరు భూ కబ్జాదారులు రేకులతో కాంపౌండ్ వాల్,మరో పక్క ఏకంగా రేకులతో ఇంటి నిర్మాణాన్ని చకచకా పూర్తిచేసి కబ్జాకు తెరలు తీశారు. ఇలా కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కళ్ళముందే కబ్జాలకు గురవుతుంటే అధికారులు మాత్రం తమ వంతు బాధ్యతలు నెరవేర్చడం లేదన్న అపవాదు వెలబడుతుంది.

ఆక్రమిత భూముల్లోనూ దర్జాగా బరితెగిస్తూ అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 లో భూ కబ్జాలు అంతా బహిరంగనే జరుగుతున్న అధికారులు మాత్రం తనకి ఏమీ తెలియనట్లు నటించడం పరిపాటిగా మారింది.కబ్జాలు ఎన్ని జరిగినా గప్ చుప్గా ఉండిపోవడమే ఇక్కడ అధికారుల రాజనీతి అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదంతా రెవెన్యూ అధికారులు కాంట్రాక్టు మాట్లాడుకొని అండదండలు అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముందుగా భూ బకాసురులు రెవెన్యూ అధికారులతో బేరం కుదిరించుకొని అంతా ఓకే అనుకున్న తర్వాతే కబ్జాదారులు ప్రభుత్వ భూమిని మింగేయడానికి బరిలోకి దిగుతున్నట్లు స్థానికంగా గుసగుసలు వినబడుతున్నాయి.భూ కబ్జాల్లో సర్వే నెంబర్ 120 ఘనతకెక్కినట్లు ప్రచారంలో ఉంది. ఇక్కడ కాళీ స్థలాలు కనబడితే చాలు అధికారుల సహకారంతో నకిలీ పత్రాలను సృష్టించి అక్రమార్కులు శాశ్వతంగా వారి గుప్పెట్లోకి మార్చుకోవడం నిత్యకృత్యంగా మారింది.



# ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యం

**ఆంజనేయ స్వామీ గుడి దగ్గర పాత బోరు ప్రేషింగ్ చేయుంచడం**

**గ్రామ సర్పంచ్ దేశవత్ హన్మ నాయక్**

**అచంపేట్, అక్షిత ప్రతినిధి:** పదరా మండల పరిధిలోని మారడుగు గ్రామం లో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం లో ఇచ్చిన హామీ ప్రకారం గురువారం ఆంజనేయ స్వామీ గుడి దగ్గర పాత బోరు ప్రేషింగ్ చేయుంచడం జరిగింది. అదే విదంగా ట్యాంక్ బజారు సైడ్ ఇంకో బోర్ వేయుంచడం జరిగింది.

గ్రామంలో ఎండాకాలంలో నీటి సమస్య ఉండకూడదు అనే ఆలోచనతో 2 బోర్లు వేయడం జరిగింది. కార్యక్రమనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దేశవత్ హన్మ నాయక్ మరియు ఉప సర్పంచ్ షేక్ అలీమ్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శేఖర్ , కార్యక్రమంలో కృష్ణారెడ్డి , గ్రామ కార్యదర్శి తగ్గ గంగ్యా నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుచ్చయ్య. మహ్మద్ ఆంజనేయులు చారి ఈరదాస్ లక్షమయ్య. అంజయ్య. గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బోర్లు వేపించినదుకు. ఎమ్మెల్య వంశీకృష్ణకి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# రక్తదానం.. ప్రాణదానం

**యువతకు పిలుపునిచ్చిన యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి.కుమార్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ దామగట్ల కుమార్ పిలుపునిచ్చారు.గురువారం ఓ రోగికి అత్యవసరంగా ా పాజిటివ్ రక్తం అవసరమైన సమయంలో తక్షణమే స్పందించి రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని బ్లడ్ స్టోరేజ్ కేంద్రాల్లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని, గర్భిణీలు



మరియు శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేసినట్లు పేర్కొంటూ, ఎవరూ భయపడవద్దని సూచించారు. రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. యువజన సంఘాలు, యువకులు ఈ మహత్తర కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు కావాలి. రక్తదానం అనేది కేవలం రక్తం ఇవ్వడం మాత్రమే కాదు, ఒక ప్రాణాన్ని కాపాడటం" అని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛంద రక్తదానం ద్వారా బ్లడ్ బ్యాంకులలో నిల్వలను పెంచి, ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించగలమని ఆయన తెలిపారు.